

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 226 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 13, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## ఉస్మానియా చరిత్రలో

# ఊహించని ఘట్టం





**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సంక్షోభంలో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యను సద్వినియోగం వైపు నడిపించడంలో నిశ్నాతను ప్రదర్శిస్తున్న ఓయూ వీసి ఆచార్య కుమార్ మొలుగురం ను ఎంతో గౌరవించుకోవాలని డాక్టర్ బరిగెల శివ అభినందనలు కురిపించారు.ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వీసి ఆచార్య కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయ 108 సంవత్సరాల పరిపాలన చరిత్రను తిరగరాసే విధంగా పరిపాలిస్తుండడం చూసి తెలంగాణ సమాజం ఎంతో గర్విస్తుందన్నారు.అధికారత్వాన్ని చూసి అధికారి గర్వపడడం కాదు అధికారున్ని చూసి అధికారత్వం గర్వపడేలా ఆదర్శవంతమైన విద్యను అందించడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ కష్టపడుతున్న వీసీ ఆచార్య కుమార్ పరిపాలన విధానంలో చరిత్ర మార్గాలను తలపిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకానికి మూడింతలకు పై రేట్లు, విద్యాభివృద్ధిని,పరిశోధన

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టిన ఓయూ వీసి ఆచార్య కుమార్
- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఔనత్యాన్ని దేశానికి పరిచయం చేసిన ఓయూ వీసీ
- భారత రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది సీజె రామకృష్ణ గవాయ్
- తెలంగాణ రాష్ట్రంలోని అత్యుత్తమ సెమినార్ గా నిలిచిపోనుంది
- దేశ పౌర హక్కులకు భంగం కలగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మేధావులదే
- దేశ పరిశోధనలలో రాజ్యాంగ నియమావళి ఆదర్శంగా నిలవనుంది
- సమాజ రక్షణ బాధ్యతను విద్యార్థి పరిశోధకులు
- ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- చరిత్ర సృష్టించిన ఓయూ వీసీని అభినందించిన మేధావులు
- భళామంచి నమ్మకమైన అధికారులుగా పేరు ఘడిస్తున్నారు
- దళిత జాతి ముద్దుబిడ్డ ఓయూ పరిపాలనకు ప్రాణంల నిలుస్తున్నారు : డాక్టర్ బరిగెల శివ



## అనురాగ్ వర్సిటీలో స్లాబ్ కూలి నలుగురికి గాయాలు

**మేడ్చల్,జులై 12(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ప్రమాదం జరిగింది. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ సమీపంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఎఫ్‌టీఎల్‌లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో అనురాగ్ యూనివర్సిటీపై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మీడియాను కూడా యూనివర్సిటీ- సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి

అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

2

## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

- రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
- యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
- ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం
- సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ



2

## కోల్‌కతాలో మరో దారుణం

ఐఐఎం విద్యార్థినిపై అత్యాచరాం

**కోల్‌కతా,జులై 12(జై భీమ్ న్యూస్):**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోల్‌కతాలోని ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నెల రోజుల క్రితం న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం విదితమే.



## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2

## ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

నిప్పంటించుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

6

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఉస్మానియా చరిత్రలో ఊహించని 'ఘట్టం'

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధిని పరిపాలన పురోగతి అభివృద్ధిని ఆదర్శవంతమైన పరిపాలనకు ఆంక్షలు లేని కట్టుదిట్లను ఏర్పాటు చేసుకుంటూ వాటిని పెంపొందిస్తున్నారన్నారు.దళిత జాతి ముద్దుబిడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిపాలనకు ప్రాణంలా నిలుస్తున్నారన్నారు.దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బి రామకృష్ణ గవాయ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా నిర్వహించబడిన సెమినార్ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఠాగూర్ సెమినార్ హాల్ వేదికగా నిలవడంతో భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించబడిందన్నారు.దేశంలో జరుగుతున్న అత్యుత్తమ పరిశోధనలో భారత రాజ్యాంగం భారత పౌరులకు రక్షణ వలయాన్ని నిర్మించిన విధానానికి ఏ మాత్రం భంగం కలగకూడదనే నేపథ్యాన్ని లోతైన కోణంలో పసిగట్టిన ఉస్మానియా విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య కుమార్ జాతీయస్థాయి సెమినార్కు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతతో కూడిన ఆలోచన చేశారన్నారు. కాలానుకూలాలుగా భారత రాజ్యాంగంలోని అంశాలను ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మేలు చేకూర్చబడే విధంగా వందకు పైగా అంశాలలో పలు సవరణలు చేయబడ్డాయని భారత రాజ్యాంగం ఘనతను ప్రపంచ దేశాలు గుర్తించిన విధంగా దేశ పరిశోధనలకు రాజ్యాంగ అంశంపై పరిశోధన విధానాలు పదునెక్కాలనే తలంపుతో సెమినార్ నిర్వహించిన ఓయూ విసి రిజిస్టార్ ను ప్రత్యేకంగా అభినందించాలన్నారు.దేశ చరిత్రలో ఒక దళిత జాతి ముద్దుబిడ్డ సుప్రీం కోర్ట్ (అత్యున్నత) ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంగా వేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మరో దళిత ముద్దుబిడ్డ ఉపకులపతిగా కొనసాగుతూ భారత రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడకుండా దేశం నలుమూలల పరిశోధన అంశానికి ఊతమిచ్చే విధంగా ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందించబడాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే తలంపు కోసం రాష్ట్ర ప్రజలను ఎంత దృఢంగా సిద్ధపరుస్తున్నారో దేశస్థాయిలో ఏఐసీసీ ప్రధాన నేత రాహుల్ గాంధీ దేశ ప్రజలను అంతే స్థాయిలో దృఢపరుస్తున్నారన్నారు.భారత రాజ్యాంగం సాధారణమైన స్థాయిలో నిర్మించబడినది కాదని చారిత్రాత్మకమైన విలువలతో కూడుకొనిన అధ్యాయనాలు జరిగాయన్నారు.సుమారు 74 సంవత్సరాలుగా భారత రాజ్యాంగం భారతదేశాన్ని ,భారతదేశ ప్రభుత్వాలను శాసిస్తున్నదంటే రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతటి ముందు చూపు దూరదృష్టితో దానిని నిర్మించారో మేధావులు పరిశోధకులు విద్యార్థులు అర్థం చేసుకొని భారతదేశం రక్షణ కోసం భారత రాజ్యాంగ మూల విలువలను సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా పరిశోధనలు కొనసాగించబడే విధంగా ఉన్నత విద్యను ముందుకు తీసుకోవాలన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య కుమార్ తలపెట్టిన ఘనమైన సెమినార్ను తెలుగు రాష్ట్రాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్ర బిందువుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధనలు అమోఘమైన రీతిలో ముందుకు సాగుతున్నాయన్నారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థి బిడ్డలకు పరిశోధక అవకాశాలు కల్పించడంలో ఉస్మానియా వీసి ఆచార్య కుమార్ రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి అద్భుతంగా పరిపాలన చేస్తున్నారన్నారు.నియమాలను పక్కనపెట్టి ఆంక్షలును పక్కనపెట్టి కేవలం పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరిశోధన అభివృద్ధికి పరిశోధన బలోపేతానికి పనికట్టుకొని ముందుకు సాగుతున్న అధికారులను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అధికార పదవులతో ఏ మాత్రం సంబంధం




లేకుండా విద్యా ప్రయోజనాలను పరిశోధన ప్రయోజనాలను విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన పోటీతత్వంలో కుస్తీ పడుతున్న అధికారుల్లా దూసుకుపోతున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారుల పనితీరును అభినందించాల్సిందేనన్నారు.ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో మిగతా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో విద్యార్థి పరిశోధ కులపై జరుగుతున్న అణచివేత ధోరణి నశింపబడాలన్నారు.విద్యార్థుల జీవితాలలో పరిశోధన విద్యా ఎంత ప్రాముఖ్యమో పరిపాలన అభివృద్ధిలో పరిశోధన విలువలను పెంపొందించడం అంతే ప్రాముఖ్యమన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో 31 కోట్ల రూపా నిధులతో ప్రాజెక్టు పరిశోధనలకు పునాదులు వేసిన కేయూ వీసి ఆచార్య ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం లను అభినందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా ప్రయోజనాలను పతాక స్థాయిలో అభివృద్ధి చేయాలనే దూరదృష్టి, ముందు చూపు కేవలం అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన అధికారులతో మాత్రమే సాధ్యపడుతుందన్నారు.అలాంటి పరిజ్ఞానవంతమైన నాయకత్వాన్ని నడిపిస్తున్న వీసీ ఆచార్య కుమారు ప్రపంచస్థాయి పరిజ్ఞానం కలిగిన పరిశోధక సంస్థలతో పరిశోధన అంశాల పట్ల విద్యార్థుల జీవితాలు మెరుగుపరచడం కోసం సంయుక్త ఒప్పందాలను చేపడుతున్నారన్నారు.ప్రతిభ కలిగిన మేధావులను సిద్ధపరిచి ప్రపంచవ్యాప్తంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిభను చాటి చెప్పాలని తపన పడుతున్న ఓయూ వీసి పరిపాలనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని మనస్ఫూర్తిగా కోరారు.ఓయూ వీసీ తలపెట్టిన సెమినార్ పట్ల అత్యంత ఆనంద భరితులైన అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి,ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తులు వీసీ ఆచార్య కుమారుడు రిజిస్ట్రార్ నరేష్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ప్రత్యేక ఆహ్వానం పలికి సన్మానించారు.తదితరహాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చీఫ్ జస్టిస్ ను మర్యాదపూర్వకంగా కలిసి చిరు శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భవిష్యత్తు అవసరాల రీత్యా రాజ్యాంగ సవరణలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అనుమతించారని... ఆ స్ఫూర్తితో పనిచేయాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ అభిప్రాయపడ్డారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా సరళిని లోతుగా విశ్లేషించారు.అతి సమైఖ్య,అతి కేంద్రీకృత రాజ్యాంగాన్ని అంబేద్కర్ వ్యతిరేకించిన విషయాన్ని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. రాజ్యాంగ ఆత్మలా,రక్షణ కవచంలా ఆర్టికల్ 32 పౌరహక్కులకు భంగం కలగకుండా కాపాడుతోందన్నారు.పరిష్కార మార్గాలు లేని హక్కులున్నా ఉపయోగం లేదన్న అంబేద్కర్ ఆలోచనలను ఆవిష్కరించారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వేసులుబాటును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ గవాయ్ వివరించారు.అమెరికాలో ద్వంద పౌరసత్వం అమల్లో ఉన్నప్పటికీ.... ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంతో పాటు సమాఖ్య పౌరసత్వం ఉందని అన్నారు. అందుకు భిన్నంగా రాష్ట్రాలన్నింటిని ఏకతాటిపైకి తెచ్చేలా బలమైన ప్రజాస్వామ్య దేశంగా పటిష్టపరిచే ఒకే దేశం ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ అమల్లోకి తీసుకురావటం గర్వించాల్సిన విషయమని చెప్పుకొచ్చారు.సమయాభావం వల్ల పూర్తి సమయం కేటాయించలేక పోతున్నానన్న జస్టిస్ గవాయ్....త్వరలోనే మళ్లీ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వచ్చి ఎక్కువ సమయం కేటాయిస్తానని ప్రసంగాన్ని ముగించారు. తన నగరం, తన విశ్వవిద్యాలయానికి భారత ప్రధాన న్యాయమూర్తితో హాజరు కావటం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడిఘంటం శ్రీ నరసింహ్మ అభిప్రాయపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు హైదరాబాద్ కు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. నాటి నిజాం హైదరాబాద్ స్టేట్ చీఫ్ జస్టిస్ పదవి చేపట్టాల్సిందిగా అంబేద్కర్ ను ఆహ్వానించారని...అందుకు అంబేద్కర్ సున్నితంగా తిరస్కరించిన విషయాన్ని జస్టిస్ నరసింహ గుర్తు చేశారు. హైదరాబాద్ లో జరిగిన సామాజిక ఉద్యమాలకు అంబేద్కర్ మద్దతు ప్రకటించారని అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన ఆటో బయోగ్రఫీ లో హైదరాబాద్ ఉద్యమాలు, సామాజిక న్యాయం సహా అనేక విషయాలను వెల్లడించారని వివరించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్రపై భారత ప్రధాన న్యాయమూర్తితో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ చొరవను ప్రశంసించారు. అద్భుతమైన కారక్యమాన్ని ఏర్పాటు చేశారంటూ... అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం కు శుభాకాంక్షలు తెలిపారు. ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ...108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రగతిని నివేదించారు. భారత ప్రధాన న్యాయమూర్తి ప్రసంగం కోసం తమ విద్యార్థులు ఎంతో ఆసక్తిని ప్రదర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా కళాశాలల ప్రగతి, భవిష్యత్తు కార్యచరణను ఈ సందర్భంగా వెల్లడించారు. మరిన్ని కార్యక్రమాలు,విద్యా, పరిశోధనల ద్వారా ఓయూ ఔన్నత్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఓయూ తరపున అతిథులను రిజిస్ట్రార్, ఓఎస్డీతో కలిసి ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి,ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

**రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం**

**మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి**

**యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం**

**ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం**

**సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ**

**హైదరాబాద్,జులై 12(జై భీమ్ న్యూస్):**

వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్‌ఆర్‌ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.



# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

**వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**నల్లగొండ,జులై 12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ -టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ -ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ -ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ-ూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సిఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ

**హైదరాబాద్,జులై 12(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఈ భేటీ- జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు- సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా పాల్గొన్నారు.

# కల్తీ కల్లు బాధితుల్లో పెరుగుతున్న కిడ్నీ బాధితులు

**కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9కి చేరిక**

**హైదరాబాద్,జులై 12(జై భీమ్ న్యూస్):**

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితులకు వైద్యం కొనసాగుతోంది. కల్తీ కల్లు బారిన పడిన వారిలో 33 మంది నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే కిడ్నీ పనిచేయని బాధితుల సంఖ్య తొమ్మిది మందికి చేరింది. ఇప్పుడు తాజాగా మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు. మరో 19 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఇక కల్తీ కల్లు ఘటనలో ప్రధాన నిందితుడు కూన సత్యం గౌడ్‌ను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన కుమారులు రవితేజ గౌడ్, సాయితేజ గౌడ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. కూన సత్యం గౌడ్ అరెస్ట్‌తో నిందితుల సంఖ్య ఐదుకు చేరింది. అలాగే ఈ ఘటనలో బాల్‌నగర్ ఎ-కై-÷-సజ్ సీఐపై వేణుకుమార్‌పై వేటు- పడింది. కల్తీ దందాపై చర్యలు తీసుకోని కారణంగా ఎక్సైజ్ సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అంతేకాకుండా మరికొంత మందిపై విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కల్తీ కల్లు ఘటనపై కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లలో మూడు కేసులు, బాలానగర్ ఎ-కై-÷-సజ్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదు అయ్యాయి.

# బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట**

**హైదరాబాద్,జులై 12(జై భీమ్ న్యూస్):**

సికింద్రాబాద్‌లో బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటా పోటీ నినాదాలు చేశారు. చెక్కులు పంపిణీ చేస్తుండగా బీఆర్ఎస్ నేతలు స్టేజ్‌పై కరెంట్ కట్ చేశారు . బీఆర్ఎస్ నేతల తీరుపై వేం నరేందర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే పద్మారావు వివాదం సృష్టిస్తున్నారంటూ డిప్యూటీ- మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మారావు, కాంగ్రెస్ ఇంఛార్జ్ సంతోష్ అనుచరుల మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. పరస్పరం నినాదాలు చేసుకున్నారు. దీంతో సికింద్రాబాద్ కట్టమైసమ్మకు సంబంధించిన బోనాలు వేడుక చెక్కుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం అన్నీ జరిగాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రోటోకాల్ కోసమే తప్ప ఎమ్మెల్యే అసలు తమకు అందుబాటు-లో ఉండటం లేదంటూ హస్తం నేతలు ఆందోళనకు దిగారు. తీవ్ర గందరగోళం నెలకొనడంతో వెంటనే పోలీసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టారు.

# సంపాదకీయం

## ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుధ్యం పడకేసింది. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిధ రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెంచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన**

**న్యూఢిల్లీ,జూలై12(జై భీమ్ న్యూస్):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.




# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు






**ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు**
**పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు**
**ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రాథమిక నివేదిక**

**న్యూఢిల్లీ,జూలై12(జై భీమ్ న్యూస్) :**

అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిం దని పేర్కొంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది.ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు- వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ, ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు-, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు






**ఏటా జూలై12న పేపర్ బ్యాగ్ దినోత్సవం**

**న్యూఢిల్లీ,జూలై12(జై భీమ్ న్యూస్):**

భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి.పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్దతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

**భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి**
**అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం**

**హైదరాబాద్,జులై 12(జై భీమ్ న్యూస్):**

నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ - పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస పక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు-ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు- చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మంత్రి పొన్నం ప్రభాకర్ కి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఎమ్మెల్సి బల్మూర్ వెంకట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు హుజూరాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల అరవింద్**




**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

దేశ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం తీసుకొని చరిత్రాత్మక ప్రతిష్టాత్మక నిర్ణయం బీసీలకు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ పరంగా విద్య ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలుచేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు పొన్నం ప్రభాకర్ కి, బీసీలకి వెన్నుదన్నుగా ఉంటూ బీసీ వర్గాల నుండి ఎంతో మందిని కార్యకర్త స్థాయి నుండి శనివారం రోజున ప్రజాప్రతినిధులుగా తీర్చి దిద్దినటువంటి గౌరవనీయులు ఎమ్మెల్సీ డా.బల్మూర్ వెంకట్ చిత్రపటానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని స్థానిక హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, మునిగంటి రాకేష్ రెడ్డి, కమలాపూర్ మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు బొంకూరి కుమార్ యాదవ్ యువజన కాంగ్రెస్ కఅధ్యక్షుడు దూడ శ్రీకాంత్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రశాంత్ వీణవంక మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు కాటిపల్లి అజయ్ హుజురాబాద్ పట్టణ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు మోరే అజయ్ యువజన కాంగ్రెస్ నాయకులు మాట్ల రాజేష్ శనిగరపు దినేశ్ సంపత్ . ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతనే కొలమానంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం

**వరంగల్ మండల పరిధిలో ఉన్న రెండు డివిజన్ ల లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రామన్నపేట మణిద్వీప్ ఫంక్షన్ హాల్ లో వరంగల్లు పచ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11వ మరియు 29 వ డివిజన్ లలోని 39 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముఖ్య అతిథులుగా పాల్గొని ఇళ్ల మంజూరు పట్టాలను పంపిణీ చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. పశ్చిమ నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లని మొదటి విడతలో కేటాయించామని అర్హతను కొలమానంగా తీసుకుని ఎంపిక ప్రక్రియ చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.వరంగల్ మండల పరిధిలో ఉన్న రెండు డివిజన్లలో అప్లికేషన్ పెట్టుకున్న వారి జాబితాను పారదర్శకంగా ఎంపిక చేశామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని 200 యూనిట్ ల ఉచిత విద్యుత్,ఉచిత బస్, గ్యాస్ సబ్సిడీ, డ్వాక్రా ద్వారా వీడిలేని రుణాలు వంటి కుటుంబ అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు సంపత్,లక్ష్మారెడ్డి, ఆలయ డైరెక్టర్ పూర్ణ, డివిజన్ అధ్యక్షులు సంగీత్, క్రాంతి, అస్గర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్‌లో నీటి వృధా...

**కేర్‌టేకర్ వేణు నిర్లక్ష్యం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ (కాకతీయ విశ్వవిద్యాలయం)లో కేర్‌టేకర్ నిర్లక్ష్యంతో నీటి వృధా జరుగుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌కు సంబంధించిన నీటి ట్యాంక్ నుంచి నిరంతరంగా నీరు పొర్లిపోతూ వృధా అవుతోంది. ఈ విషయాన్ని పలుమార్లు కేర్‌టేకర్ వేణు దృష్టికి తీసుకెళ్లినా, ఆయన నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని వారు తెలిపారు.కేర్ టేకర్ పదవికి తగ్గట్టుగా విధులకు నిష్ఠతో వ్యవహరించకుండా, ప్రాథమిక సమస్యలపైనే ఉదాసీనంగా ఉండటం హాస్టల్‌లోని వనరుల దుర్వినియోగానికి కారణమవుతోంది. విద్యార్థుల సహజీవనానికి ఇది అంతరాయంగా మారుతుందని వెంటనే హాస్టల్ డైరెక్టర్ దీనిపై స్పందించి కేర్ టెకర్ పై తగిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరిస్తున్నారు.



# పిహెచ్‌సిలను పరిశీలించిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ.అప్పయ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రతి శనివారం చిన్నపిల్లలకు, అవుట్ రీచ్ ఇమునైజేషన్ సెషన్ నిర్వహించడం లో భాగంగా శనివారం రోజున హనుమకొండ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ.అప్పయ్య ఎల్కతుర్తి పీహెచ్ సి లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు అయిన సూరారం, ఎల్కతుర్తి పరిధిలోని ఇందిరానగర్, వల్భాపూర్ల గ్రామాలలో జరుగుతున్న టీకాల కార్యక్రమం ను తనకి చేయడం జరిగింది, ఈ రెండు చోట్ల మొత్తం 6గురి పిల్లలకి, 8డోసుల టీకాలు ఇచ్చినట్లు ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించాలని, ఇంటింటి సర్వే చేస్తున్న సమయంలో ఎవ్వరికైనా జ్వరం లక్షణాలు ఉన్నట్లు తెలిస్తే అక్కడే మలేరియా ఆర్.డి.టి టెస్ట్ చేసి, జ్వరం మాత్రలు ఇచ్చి మిగితా పరీక్షలకు పీహెచ్సికి రావాలని సూచించారు .అలాగే గ్రామంలో తిరుగుతూ ప్రజలకు డిఎం అండ్ హెచ్‌ఓ సీసనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. డిఎం అండ్ హెచ్‌ఓతో పాటు సూరారం పల్లె దావఖన వైద్యులు డా. సౌమ్య, సూపర్ వైజర్ రామ్ చందర్, ఎఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

# ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు






**ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్, మినీ స్టేడియం**
**రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా**
**జంగా'కు ఘన సన్మానం**
**తరలివచ్చిన క్రీడా సంఘాలు, అభిమానులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ... ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ల తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు. ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో ఎమ్మెల్యే కడియం సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికీ విశేషంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతోపాటు దేశంలో ఖోఖో క్రిడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్ధుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు. ఈ స్పూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డితో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిధులు సన్మానించారు.

**తరలివచ్చిన అభిమానులు..**

ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు,క్రీడా అభిమానులు,జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది. జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆధ్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం, వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు, ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్‌లో లోయలో పడ్డ వాహనం

**ఐదుగురు వ్యక్తుల దుర్మరణం**

**శ్రీనగర్,జులై 12(జై భీమ్ న్యూస్):**

జమ్ము కశ్మీర్ రాష్ట్రం రాంబన్ జిల్లాలో శనివారం ఉదయం వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో యావర్ అహ్మద్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు- సమాచారం. యుక్రల్ పోగల పరిస్తాన్ ప్రాంతంలోని సేనాబాతిలో రోడ్డుపక్కన ఉన్న 600 అడుగుల లోయలో పర్యాటకుల వాహనం పడింది. రెస్క్యూ సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జీతేంద్ర సింగ్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతులు కుటు-ంబాలకు లక్ష రూపాయలు, గాయపడిన 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులు తౌఖర్ అహ్మద్, షకీల్ అహ్మద్, గాయపడిన వారు మహ్మద్ రఫీక్, అబ్దుల్ లతీఫ్, అజాజ్ అహ్మద్‌గా గుర్తించారు. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశాయిపేట తోళ్లపరిశ్రమను మినీ లెదర్ పార్కుగా మార్చాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కుల వివక్షా వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన కెవిపిఎస్ జిల్లా కార్యాలయం రాంనగర్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దేశాయిపేట లోని తోళ్ల పరిశ్రమను మూసివేయడం వలన దానిమీద ఆధారపడి జీవిస్తున్న అనేకమంది ఉపాధి కూలిపోయారని, పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయని, ఆ తోళ్ల పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, దుర్గంధం, చెడు వాసన వస్తుందని చుట్టుపక్కల కాలనీలోని ప్రజలు ఫిర్యాదులు చేయడం వలన అప్పటి ప్రభుత్వం ఆ పరిశ్రమను మూసివేసిందని, పరిశ్రమ మూయడం వలన ఉపాధి కోల్పోయిన వారందరికీ మామునూరులో మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మించి అందులో వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మాణం నేటికీ కలగానే మిగిలిపోయిందని, అనేకమంది నిరుద్యోగులు టెక్స్టైల్ పార్క్ నిర్మాణం పూర్తయితే తమకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థికంగా కుటుంబాలు బాగుపడతాయని ఎదురుచూస్తున్న ఈ ప్రభుత్వాలు




పట్టించుకోవడంలేదని, గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కూడా ఆ ప్రయత్నం చేయలేదని, నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమైన మెగా టెక్స్టైల్ పార్కు నిర్మాణం పూర్తి చేసి ఈ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, అలాగే దేశాయిపేట తోళ్ల పరిశ్రమ భూములను అందులోని మిషనరీలను ఆజం జాహి మిల్లు వలె ఈ ప్రభుత్వం అమ్మడానికి ప్రయత్నాలు చేస్తుందని, ఆ భూములను అమ్మకుండా అందులో మినీ టెక్స్టైల్ పార్కు నిర్మించి నిరుద్యోగ యువతకు, ఉపాధి లేని దళితులకు లెదర్ సంబంధిత ఉత్పత్తుల శిక్షణనిచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అలా కాకుండా ఆ భూములను వేరే వాటికి కేటాయించిన, అమ్మిన కెవిపిఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ముడుసు నారాయణ, సహాయ కార్యదర్శులు గడ్డం అశోక్, దానబోయిన రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు శనిగరపు జనార్ధన్, శనిగరపు భాస్కర్, ఎనగందుల బాబురావు, బొట్ల సారంగం, సిరిమిళ్ళ సుభద్ర పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన కోపాగ్నిలో సీఎం రేవంత్ దహనం





**సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్**

**సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్**

**విద్యార్థుల కోసం రోడ్ ఎక్కిన సేవాలాల్ సేన నాయకులు గాంధీభవన్ ముట్టడికి హెచ్చరిక**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను తేలిగ్గా తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సేవాలాల్ సేన గట్టిగానే జులకిచ్చింది విద్యార్థులకు న్యాయం చేయని సీఎం రేవంత్ రెడ్డి సేవాలాల్ సేన నాయకులు హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ గేటు వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మండిపడుతూ విద్యార్థుల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుంది రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా విద్యాశాఖ మంత్రి లేరు ఇంకా ఎంత నిర్లక్ష్యం అంటూ ఫైర్ అయ్యారు 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో పెట్టి లక్షలాది విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఇది విద్యపై యుద్ధమే అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు

**సేవాలాల్ సేన డిమాండ్..**

నెల రోజుల లోపు స్కాలర్షిప్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి లేకపోతే హనుమకొండ డిఇఓ, డిఐఈఓ కార్యాలయాలపై ముట్టడి చేస్తాం ఆ తర్వాత హైదరాబాద్ గాంధీ భవన్ ని ముట్టడే లక్ష్యం అని గట్టిగానే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ ఇస్లావత్ మోహన్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు బానోతు సుమన్ నాయక్, ఇస్లావత్ వీరన్న నాయక్, ఇస్లావత్ రాహుల్ నాయక్, ఇస్లావత్ తిరుపతి, నాయక్, మూడవత్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు నుండిపై నుండి గీతా కార్మికుడు బుర్ర కుమారస్వామి మృతి

**జనసంద్రంలా మారిన మడిపల్లి గ్రామం**

**మంచితనానికి మానవత్వానికి మరోరూపం కుమారస్వామి**

**ఆదిత్య డీజి హై స్కూల్ కరెస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి, స్థానిక నాయకులు, బంధువులు**

**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

పొట్ట కూటి కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తాటి చెట్లు ఎక్కి కల్లు గీస్తూ జీవించే గీత కార్మికుల బతుకులు ప్రమాదకరం. వారి గీత మార్చేందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సరైన ఆదరణ లేక రోజు రోజుకు కుల వృత్తి అంతరించిపోతున్నది. ఊరూరా, వాడవాడలా వెలసిన బెల్టుషాపుల ధాటికి కల్లుకు గిరాకీ తగ్గిపోయింది. ఒకప్పుడు కుటుంబ పోషణకు ఉపయోగపడ్డ గీత వృత్తి వల్ల లాభం లేదనుకుని ఇప్పటితరం ఆ వృత్తికి దూరం అవుతున్నారు. ఇదిలా ఉంటే హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంకాలం గీతా కార్మికుడు బుర్ర కుమారస్వామి తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీసి దిగుతుండగా పాలు జారి కిందపడిపోగా అక్కడే ఉన్నటువంటి కొందరు చూసి ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. శనివారం పుల్ల కుమారస్వామి అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, బంధువులు, కుల బాంధవులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి భార్య ధనశ్రీ, కూతురు రక్షిత, కుమారుడు చందు, బుర్ర సదానందం, బుర్ర రవీందర్, బుర్ర నర్సయ్య, ఆదిత్య డిజి హై స్కూల్ కరస్పెండెంట్ రాజు రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి, గ్రామ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి బాల కిషన్, ముల్కనూర్ మహిళ సహకార డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో ఫొరెన్సిక్ వైద్యుల పాత్ర ప్రధానం విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



నేర నిరోధంలోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ, కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు. కాకతీయ వైద్య కళాశాల ఎన్ఆర్ఐ భవన్ లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు... నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ, కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరా చారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డుప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడుతున్నాయని కమిషనర్ తెలిపారు. జూలై 05వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 490 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 22 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 4,46,800/- జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 182 కేసులు నమోదు కాగా, 8మందికి జైలు శిక్ష పడగా, 2,05,100/-రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల126 కేసుల్లో,9మందికి జైలు శిక్ష పడగా, 1,55,000/- జరిమానా, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 125 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 1,16,700/- జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వాహనదారులకు సూచిస్తూ... మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

**మరోమారు హాజరవుతానంటూ సమాచారం**

**అమరావతి,జూలై12(జై భీమ్ న్యూస్):**

మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయం

**కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం మహేందర్ గౌడ్**
**దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు**

ఐనవోలు: (జై భీమ్ న్యూస్)


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయమని అని కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు బీసీలకు 42 రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ పాలాభిషేకం చేసి మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల



ప్రజలు, మైనార్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కిసాన్ సెల్ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, మీడియా మిత్రులు వివిధ గ్రామాల అధ్యక్షులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులలో అడ్మిషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ ప్రక్రియ ఈనెల 5వ తేదీ వరకు కొనసాగుతుందని ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఇంజనీరింగ్ అడ్మిషన్స్ ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని అడ్మిషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు తమ తమ ఒరిజినల్ కుల ధ్రువీకరణ ఆధార్ కార్డు పత్రాలను అన్నింటిని వెంట తెచ్చుకోవాలని సూచించారు. కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కౌన్సిలింగ్లో కళాశాల వైస్ ప్రిన్సిపల్, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ అంజన్ రావు, రెహమాన్, సుధీర్, డాక్టర్ జితేందర్, డాక్టర్ చందర్ కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ధ్రువీకరణ పత్రాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి విద్యార్థికి అందజేశారు.

## నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో ముమ్మర తనిఖీలు

**డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి.**
**ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం**
**యువత మత్తుకు బానిస కావద్దు**
**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.**
**చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు**
**పస్రా ఎస్సై కమలాకర్**

పస్రా జై భీమ్ న్యూస్







ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పస్రా సీఐ రవీందర్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా శనివారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు , చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు.

## ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు


**నిప్పంటిచుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం**

భువనేశ్వర్,జులై 12(జై భీమ్ న్యూస్):

ఒడిశాలో దారుణం చోటు-చేసుకుంది. ఓ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు భరించలేని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో 90శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడుతోంది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన తోటి విద్యార్థి మంటలంటు-కోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్ప టికీ చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యింది. న్యాయం జరగడం లేదనే ఆవేదనతో కాలేజీ ప్రాంగణంలోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఓ విద్యార్థిని బీఈడీ రెండో సంవత్సరం చదువుతోంది. ఓ విభాగాధిపతి సదరు విద్యార్థినిని కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనమాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది. వారంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎటు-వంటి చర్యలు తీసుకోలేదు.

## వరంగల్ దేశాయిపేటలో నెహ్రూ మెమోరీ స్కూల్ పేరుతో దళితుల భూమి కబ్జా

జై భీమ్, జూల్కె 12 వరంగల్



వరంగల్ దేశాయిపేటలో ఉన్నటువంటి నెహ్రూ మెమోరియల్ స్కూల్ గతంలో ప్రవేట్ స్కూల్ గా నిర్మించబడినది కొన్ని దినముల తర్వాత ఏడి ఏడి స్కూల్ గా నడుచుకుంటూ పూర్తిగా విద్యార్థులు రాకుండా పోవడం వల్ల ఏడి ఏడి స్కూల్ గా తీసివేసి గవర్నమెంట్ స్కూల్ గా అటాచ్ చేశారు ఈ స్కూలుపై ప్రైవేటు యజమాన్యం అజమాయిస్ చేస్తూ ఈ భూమిపై సర్వహక్కులు మాకే ఉన్నాయని 8 ఎకరాల 30 గుంటల భూమిని 308/2 రెవెన్యూలో నెహ్రూ మెమోరియల్ స్కూల్ కింద చేసుకున్నారు 1969 నుండి రికార్డులోకి వస్తున్నారు గతంలో ఈ భూమి ఎస్సీల మీద శత్వార్ పట్టా కూడా నమోదయ్ ఉంది అట్టి భూమి మార్చి దేశాయిపేటలో ఉన్న కొంతమంది భూకబ్జా కోరులు దర్జాగా కబ్జా చేస్తూ ఎక్కడికక్కడ కబ్జా చేసుకుంటున్నారు దయచేసి పూర్తిగా రెవెన్యూ రికార్డు ప్రకారంగా ఎస్సీల ఈనాం భూములు సంరక్షించి భూ కబ్జా దోపిడీదారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని దళితుల ఎస్సీల భూమిని కాపాడాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం ఈ భూమిపై గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తే తొలగించడం జరిగినది దీనిపై ఎస్సీ సంఘాలు అంబేద్కర్ సంఘాలు జాతి అస్తిత్వం కలిగిన వారు ప్రతి ఒక్కరు స్పందించాలని తెలియజేస్తున్నాం.

## నేర నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర ఎంతో ముఖ్యం

**గూడూరు సిఐ సూర్య ప్రకాష్**
**ప్రతి షాపు ముందు సి సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి**
**ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

కొత్తగూడ, జై భీమ్ న్యూస్

నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోండి... నేరాలను అరికట్టండి అని మహబూబాబాద్ జిల్లా గూడూరు సర్కిల్ సీఐ జి సూర్య ప్రకాష్ కొత్తగూడ మండల కేంద్రంలోని దుకాణ సముదాయాన్ని పరిశీలించి యజమానులకు అవగాహన కల్పిం చారు. మండల కేంద్రంలో ప్రధాన దారి పై పోలీసులు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడ ప్రజలకు వ్యాపారస్తులకు నేరాలు నరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ... వ్యాపార సముదాయాల ముందు నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో నేరాలు అరికట్టడంతో పాటు దొంగతనాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించవచ్చుని... దీని ద్వారా మండల కేంద్రంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నెలకొల్పుకోవచ్చని సీఐ సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కుషకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్



ఏటూరు నాగారం. జై భీమ్ న్యూస్

ఏటూరునాగారం ద్విచక్ర వాహనం పై గంజాయి తరలిస్తున్న మహిళను అరెస్ట్ చేసిన సంఘటన ఏటూరునాగారంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి నుండి ఏటూరునాగారం మండలకేంద్రంలోని యువతకు అమ్మేందుకు గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం పోలీసులకి రాగా ఏటూరునాగారం ఎస్సై ఎన్.రాజ్ కుమార్ తన సిబ్బందితో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల వద్ద మాటు వేసి ఉండగా చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఎస్కె నిఖత్ అనే మహిళా ద్విచక్ర వాహనం పై గంజాయిని చిన్నబోయినపల్లి నుండి స్కూటీ పై ఏటూరునాగారం వైపు తీసుకొని వస్తుండగా పోలీసులకు పట్టుబడింది. వెంటనే తనను అదుపులోకి తీసుకుని విచారించగా హన్మకొండకి చెందిన వాహదుల్ల అనే వ్యక్తి వద్ద రెండు రోజుల క్రితం గంజాయి కొనుగోలు చేసి ఏటూరునాగారంలో విక్రయించేందుకు వచ్చానాని విచారణలో తెలిపిందని మహిళ వద్ద నుండి పోలీసులు 230 గ్రాముల ఎండు గంజాయి,యమహా స్కూటీ, సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నారు.అనంతరం సదరు మహిళను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు.యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని ఏటూర్ నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ హెచ్చరించారు.గంజాయి విక్రయించేందుకు వచ్చిన మహిళను చాకచక్యంగా పట్టుకున్న ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్ లను ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అభినంధించారు.

## ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

వరంగల్ క్రైమ్, జై భీమ్ న్యూస్

సర్టిఫికెట్లు తయారు చేస్తున్న వ్యక్తిని మట్టేవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోచమ్మ వేణు రావు కాలనీ ఏరియాలో నల్లబెల్లి అమరేందర్ హనుమాన్ ఆన్లైన్ సెంటర్ నిర్వర్తిస్తున్నాడు ఈ సెంటర్లో ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేస్తూ సర్టిఫికెట్లు రెడీ చేస్తున్నాడు హైదరాబాద్ మున్సిపాలిటీకి వరంగల్ రెవెన్యూ అధికారులకు సంబంధించిన సంతకాలు ఫోర్జరీ చేస్తూ రెసిడెన్షియల్ మున్సిపాలిటీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నాడు ఏజెంట్లను పెట్టుకొని ఆధార్ కార్డులో చేర్పులు మార్పులు కావలసిన ప్రజల అవసరాలని ఆసరాగా చేసుకుని అధిక డబ్బులు తీసుకుని జనన నివాస సర్టిఫికెట్ ఇస్తున్నాడు ఇక ఆధార్ సెంటర్లో వారితో కుమ్మక్కై అందరి సహకారంతో సర్కార్డులో తయారు చేస్తుండగా విశ్వనీయ సమాచారం మేరకు వరంగల్ టాస్క్ ఫోర్స్ అధికారులు రెవెన్యూ అధికారులు ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించగా నల్లబెల్లి అమరేందర్ ను పట్టుకొని అతని వద్ద హైదరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన ఖాళీ. ఫార్మాట్ పేపర్స్ మీసేవ ఫార్మాట్ పేపర్స్ ముద్రించినవి ప్రింటర్ కీబోర్డ్ రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



# వెనుకబడిన వర్గాలు.. వేగంగా అభివృద్ధి చెందాలి





**వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**బీసీ వర్గాలకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలపరిచి తీరుతాం**
**అణగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయాలను అమలుపరుస్తుంది**
**ఆచరణకు సాధ్యం కానీ అమలులను సాధ్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరుచుకుందాం**
**సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి బీసీలంతా అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. అందరం కలిసి ఒక రక్షణ కవచంలా బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. మంత్రి కొండా సురేఖ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్ , పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , బీసీ సంఘాల ప్రతినిధులు వేర్వేరుగా ముఖ్యమంత్రిని కలిశారు.

వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పంతోనే ఇంతకాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశాం. నెల రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు వెలువరించింది. రిజర్వేషన్లు 50 శాతానికి మించి పెంచరాదని గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఆ చట్టంలో 50 శాతం గరిష్ట నిబంధనను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించాం. రిజర్వేషన్లను సవాలు చేస్తూ ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే నిష్ణాతులైన న్యాయవాదులను నియమించి వాదనలు వినిపిస్తాం. బీసీ రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా అందుకు సిద్ధంగా ఉన్నాం. నా చిత్తశుద్ధిలో లోపం లేదు. మా నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరు. అన్ని వర్గాలతో పాటు అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి అందరి అభిప్రాయాలను తీసుకున్నాం. కుల గణన డేటా వంద శాతం డిజిటలైజ్ చేశాం. భవిష్యత్తులో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలులేకుండా డేటాను భద్రపరిచాం. సామాజిక న్యాయం చేయాలన్న లక్ష్యంతో ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికీ అన్నింటినీ అధిగమించి రాష్ట్రంలో కులగణన పూర్తి చేశాం. పక్కా ప్రణాళికతో పూర్తి పారదర్శకంగా, శాస్త్రీయంగా కులగణన పూర్తి చేశాం. ఏడాది కాలంలో ఈ ప్రకియ పూర్తి చేసి ఫిబ్రవరి 4 వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నాం. కులగణన విషయంలో తెలంగాణ తీసుకున్న నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది. తెలంగాణలో కులగణన చేయడంతో ఆ ఒత్తిడికి లొంగి కేంద్రం 2026 లో జరిగే జన గణనలో కుల గణనను చేర్చించింది. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని కొందరు చేస్తున్న విమర్శలు అర్థం లేనివి. బీసీ రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది" అని ముఖ్యమంత్రి కుల గణన, రిజర్వేషన్ల అంశంపై సమగ్రంగా వివరించారు. రిజర్వేషన్లను కాపాడుకునే విషయంలో అన్ని ప్రయత్నాలు చేస్తూ, అందరం కలిసికట్టుగా పని చేద్దామని చెప్పారు.



# తప్పిపోయిన బాలికను క్షేమంగా కాపాడిన సిఐ రంజిత్ కుమార్

**బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన సుబేదారి పోలీస్ అధికారులు**
**సీఐ రంజిత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన బాలిక తల్లిదండ్రులు**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ జై భీమ్ న్యూస్

తప్పిపోయిన బాలికను తిరిగి తల్లిదండ్రులకు వచ్చిన సుబేదారి పోలీసులు.తాడిచర్ల మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి చెందిన ఉల్లిగంటి. సంపత్ కుమార్తె అయిన శ్రీ నిత్య 9 సంవత్సరాలు హనుమకొండ హంటర్ రోడ్ లో గల టీజీఎస్ యుఆర్ఎస్ సోషల్ వెల్ఫేర్ లో 5వ తరగతి చదువుతుంది. నిన్నటి రోజు అనగా తేదీ 12/7/2025 మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హాస్టల్లో నుండి నిత్య అకస్మాత్తుగా బయటికి వెళ్లిపోయింది. ఇదే హాస్టల్లో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ అయిన బైరి. ఉమా పాప లేదని తెలిసి ఎంత వెతికినా కనిపించకపోగా సుబేదారి ఇన్స్పెక్టర్ అయినా ఎం. రంజిత్ కుమార్ కు తెలుపగా తన సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు పరిశీలించగా పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉందని తెలుసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి శ్రీ నిత్య తల్లిదండ్రులకి అప్పగించిన సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్.

# బిసిలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

న్యూఢిల్లీ,జూలై12(జై భీమ్ న్యూస్):

బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# ఎపిలో ప్రాథమిక హక్కులకు భంగం


అమరావతి: ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని, సమాధానం నుంచి కోరుకునే అవకాశం ఉండాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎపిలో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. ఎపిలో జరుగుతున్న అణచివేతలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ జగన్ ట్వీట్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోందని, పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ, అసమ్మతి గళాలను నులిమేస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు మిర్చియార్డులో.. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారని, పల్నాడులో పోలీస్ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నఎమ్మెల్యే నాగమల్లేశ్వరరావు కుటు-ంబాన్ని పరామర్శించడానికి వెళ్తే 5 కేసులు 131 మందికి నోటీ-సులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని, బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్తే ఇష్టం వచ్చినట్టు-గా వైఎస్ఆర్ సిపి కేడర్ ను అక్రమంగా ఇరికిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాన్ని బెదిరించి, అణచివేయాలని చూస్తోందని, ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవటం సరికాదు అని జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

**తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన**
**మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు**

విశాఖపట్టణం,జూలై12(జై భీమ్ న్యూస్):

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.



# విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

**విచారణకు పూర్తిగా సహకరిస్తామన్న బోయింగ్**

న్యూఢిల్లీ,జూలై12(జై భీమ్ న్యూస్):

అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన క్రమంలో బోయింగ్ సంస్థ స్పందించింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై బోయింగ్ సంస్థ స్పందించింది. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంది. అంతేకాదు బాధితులకు అండగా ఉంటామని వెల్లడించింది. 'ఎయిర్ ఇండియా విమానం-171 ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు, సిబ్బంది చుట్టూనే మా ఆలోచనలు తిరుగుతున్నాయి. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్ ప్రకారం.. ఏఐ-171కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏఏఐబీకి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు- ఆగిపోయి నట్లు- వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు- మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఆ÷ఈ) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ- బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

# రెండు లారీలు ఢీకొనడంతో ఇరుక్కుపోయిన డ్రైవర్

విజయనగరం,జులై 12(జై భీమ్ న్యూస్):

జాతీయ రహదారి 46పై శనివారం ఉదయం రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒక లారీలో ఉన్న డ్రైవర్ నాయుడు క్యాబిన్ సీట్లో ఇరుక్కుపోయాడు. స్థానికులు డ్రైవర్‌ను బయటకు తీయాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో అగ్నిమాపక స్టేషన్‌కి సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# ఎఐ ఆధారంగా భగవద్గీత

### ఐదునిముషాల నిడివిలో పూర్తి

ప్రస్తుతం భారత సినిమా ఇండస్ట్రీ పురాణాలు, ఇతిహాసాల ఆధారిత సినిమాలపై మక్కువ చూపుతున్నారు. వందల ఏళ్ల నాటి గ్రంథాల కథలు, శ్లోకాల గాథలు నేటి టెక్నాలజీతో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 'అదిపురుష్', 'శాకుంతలం', 'హనుమాన్' లాంటి సినిమాలు రాగా.. తాజాగా బాలీవుడ్ నుండి 'రామాయణ' కూడా రెండు బాగాలుగా రాబోతుంది. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ పురాణాల ఆధారంగా ఏడు సినిమాలు నిర్మించనున్నట్లు- అధికారికంగా ప్రకటించగా, ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ మాధ్వాని తాజాగా మరో సర్ప్రైజ్‌ను పంచుకున్నారు. ఏఐని ఉపయోగించి భగవద్గీతపై షార్ట్ ఫిల్మ్ రూపొందించినట్లు- చెప్పారు. రెండేళ్లు కష్టపడి దీన్ని అభివృద్ధి చేసినట్లు రామ్ మాధ్వానీ తెలిపారు. ఈ షార్ట్ ఫిల్మ్ కేవలం ఐదు నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, అందులో గీతలోని 18 అధ్యాయాల సారాంశం చేయించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ ప్రివ్యూలలో ఈ చిత్రాన్ని ప్రదర్శించాగా.. 'వర్చువల్ రియాలిటీ ద్వారా మనం కథలోని పవిత్రతను పునరుద్ధరించవచ్చు. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న ఇతిహాసాల కంటే గొప్ప కథలు మరేం ఉండవు' అని రామ్ మాధ్వానీ చెప్పారు. తన లక్ష్యం కేవలం పౌరాణిక కథను చూపడం మాత్రమే కాదని, ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతికి దగ్గర చేయడం అని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు కేవలం కథగా మాత్రమే కాదు, మన సంస్కృతి, తత్వాన్ని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి.



# యానిమల్ లాంటి హీరోతో డేటింగ్

### నటి రష్మిక మందన్న హాట్కామెంట్స్

వరుస సినిమాలతో అలరిస్తున్నారు నేషనల్ క్రష్ రష్మిక కెరీర్‌కు, 'యానిమల్' మూవీ ఎంతో విజయాన్ని అందించింది. అదే స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. తాజాగా రష్మికను.. ఓ ఇంటర్వ్యూలో నిజ జీవితంలో యానిమల్ హీరో పాత్ర స్వభావం ఉన్న వ్యక్తితో మీరు డేటింగ్ చేస్తారా? అతడిలో మార్పు తీసుకురాగలరా? అని ప్రశ్న ఎదురవ్వగా .. ఆసక్తికర సమాధానమిచ్చింది రష్మిక. అలాంటి వ్యక్తితో డేటింగ్ చేయడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఇదే ఇంటర్వ్యూలో ఆమె ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా పంచుకున్నారు. మనం ఎవరినైనా ప్రేమిస్తే.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే మార్పు కచ్చితంగా జరుగుతుందని నేను నమ్ముతాను. ఎందుకంటే భాగస్వామితో కలిసి ఉంటున్నప్పుడు వారితో కలిసి జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు ఇద్దరి వ్యక్తిత్వాల్లో మార్పు వస్తుంది. ఒకరికి ఒకరు అభిప్రాయాలు పంచుకుంటారు. ఇష్టాయిష్టాలు తెలుసుకుంటారు. ఒకరి కోసం ఒకరు మారతారు. మీ ప్రాణ స్నేహితుడితో కాని, మీ భాగస్వామితోనే కాని కొంతకాలం కలిసి ప్రయాణించాక అకస్మాత్తుగా పాత రోజులను గుర్తుచేసుకుంటే వారి కోసం మీరు ఎంతలా మారారో అర్థమవుతుంది. ఆ మార్పునకు ఒక్కోసారి మీరే ఆశ్చర్యపోతారని చెప్పారు. తాను అర్థంచేసుకునే భాగస్వామి గురించి మాత్రమే మాట్లాడినట్లు తెలిపారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు- 'ది గర్ల్ రైడ్‌తో సిద్ధమవుతున్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించారు అలాగే అట్లీ- అల్లు అర్జున్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి.



# లెనిన్ మూవీ నుంచి శ్రీలీల ఔట్

అక్కినేని అఖిల్ నటిస్తున్న చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న సినిమాను , అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై ఈ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర షూటింగ్ కూడా జరుగుతోంది. పలు పోస్టర్లను కూడా విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో తొలుత టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీ లీలా ఎంపికైంది. తర్వాత ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. శ్రీలీలను లెనిన్ చిత్రం నుంచి తప్పించిన తర్వాత మేకర్స్ షూటింగ్ పనులను మరింతగా వేగవంతం చేశారు. అయితే శ్రీలీలాతో ఇప్పటికే తీసిన ఓ 2 వారాల సీన్లను ఇప్పుడు భాగ్యశ్రీ తో రీషూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. శ్రీ లీలా తో తీసిన సీన్స్ అన్నింటిని మళ్లీ చిత్రీకరించ బోతున్నారు. దీంతో టీమ్‌కు మరింత పని భారం పడనుందని అంటున్నారు. కాగా భాగ్యశ్రీ జూలై 16 నుండి షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అవుతున్నట్టు-.. సమాచారం. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పనిచేస్తుండగా. మాస్ అప్పీల్, స్టైలిష్ కథనంతో అఖిల్ ఈసారి కచ్చితంగా హిట్ కొడతాడా? అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.

# పుష్పలో రష్మిక లాంటి రోల్స్ చేయాలని ఉంది

### కన్నడ నటి సప్తమీ గౌడ వెల్లడి

కన్నడ నుంచి టాలీవుడ్‌కి అందాల భామలు వరుసగా ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. సౌందర్య తర్వాత ఆ ట్రెండ్ తగ్గలేదు. నటనతో, గ్లామర్‌తో ఆకట్టుకుంటూ ఇక్కడ తమ సత్తా చాటుతున్నారు. అనుష్క,పూజాహెగ్డే రష్మిక మందన్న లాంటివారు ముందంజలో ఉండగా, పలు కొత్త హీరోయిలు కూడా టాలీవుడ్‌కి అడుగుపెడుతున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా సినిమాలు వస్తుండటంతో, ఆ చిత్రాల్లో నటించిన హీరోయిన్లకు మిగతా భాషల నుంచి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా 'కాంతార' ద్వారా సప్తమీ గౌడ తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అయితే 'కాంతార' లాంటి హిట్ అందుకున్న తర్వాత ఏ హీరోయిన్ అయినా వరుస సినిమాలతో ధూసుకుపోతారు కానీ.. సప్తమీ మాత్రం 'కాంతార' తర్వాత ఎక్కువ సినిమాల్లో కనిపించలేదు. అయితే దీనికి స్పష్టమైన కారణం ఉన్నట్లు చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ' 'కాంతార' తర్వాత అదే తరహా పాత్రలు నా ముందుకు వచ్చాయి. రొటీన్‌గా అవే పాత్రలు చేయడం ఇష్టం లేక మంచి పాత్రల కోసం వెయిట్ చేశాను. ముక్కు పుడకలు పెట్టుకోవడం.. గ్రామీణ యువతిగా కనిపించడం.. డైలాగ్స్ లేకపోవడం, సినిమాలో క్యారెక్టర్ సరిగా లేకపోవడం వల్ల నేను సినిమాలు ఒప్పుకోలేదు. మంచి పాత్రల కోసం వెయిట్ చేయడం వల్ల ఎక్కువ సినిమాల్లో నటించలేకపోయాను. మిగతా హీరోయిన్లతో నాకు స్క్రీన్ స్పేస్ లేదు.. ప్రజంట్ తెలుగులో మరో రెండు సినిమాల్లో నటిస్తున్నాను. మరిన్ని అవకాశాలు వస్తాయని నమ్ముతున్న. పుష్ప మూవీలో రష్మిక మందన్నకు దక్కిన లాంటి రోల్స్ వస్తే బాగుంటుందని వెయిట్ చేస్తున్నా' అని చెప్పారు.

